క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రిసోర్స్‌పర్సన్

తాడేపల్లిగూడెం (టీఓఎన్): ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని సంరక్షించాలని గ్రంథాలయ రిసోర్స్‌పర్సన్ ప్రత్తి వీరాస్వామి అన్నారు. స్థానిక గ్రేడ్ -1 శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి శిక్షణ తరగతులు గ్రంథాలయాధికారి సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రత్తి వీరాస్వామిచే మెదడుకు మేత, అక్షరాలు, కథలు చదివించడం, కథలు చెప్పడం, పుస్తక సమీక్ష జరిగింది. మల్లిఖార్జున పర్విలచే జోకే, తెలుగు పదాలు, లెచున్ అండ్ హూన్ ఆటలు ఆడించారు. ఎ.జానార్దన్‌రావు, లక్ష్మణరావు, సిబ్బందికి వివిధ అంశాలను చర్చించారు.

రావిపాడులో ముమ్మరంగా ఉపాధి పనులు

పెంటపాడు: ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించి వచ్చే వర్షాకాలంలోగా పనులు పూర్తి చేయాలని ఎంపీడీఓ రాంప్రసాద్ కోరారు. పెంటపాడు మండలం రావిపాడులో టీఏ అశోక్ ఆధ్వర్యంలో కొండేపాడు, రావిపాడు గ్రామాల్లో కాలవల పూడిక తీత పనులు వేగంగా జరుగుతున్నాయి. వాటిని ఎంపీడీఓ పరిశీలించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మలేరియా అధికారి తనిఖీలు

తాడేపల్లిగూడెం (టీఓఎన్): పట్టణంలోని యాగర్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంగళవారం జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి యాతం నాగబాబు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఫీవర్ సర్వేలు, ఆరోగ్య విద్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పరిసరాలలో జరుగుతున్న వివిధ అంశాలను పరిశీలించారు. వ్యాధులు జరిగాయి. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని, పలు అంశాలు చర్చించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ సాయితేజ, స్టాఫ్ నర్స్ యూనిట్ అధికారి ఎస్.ఎస్.ప్రసాద్, ఆరోగ్య సెక్రటరీ టి.చంద్రకుమారి, ఆశా జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ ఎస్.ప్రసాద్ బాబు, హెల్త్ సూపర్‌వైజర్లు పి.హనీ మెర్సీలకు పలు సూచనలు చేశారు.

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ముఖ్యం

సమావేశంలో అక్షర కరస్పాండెంట్ కృష్ణవర్మ

తాడేపల్లిగూడెం (టీఓఎన్): ర్యాంకులు కంటే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ముఖ్యమని 'అక్షర' కరస్పాండెంట్ కేపీ కృష్ణవర్మ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవర్మ మాట్లాడుతూ చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, ఐఐటీ, జేఈఈ మెయిన్స్‌లో, నీట్‌లోను ఈఏసెట్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఆర్ట మెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, వంటి శిక్షణలో తీర్చేదు ఇచ్చి ఉద్యోగాలు సాధించాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ పొందిన విద్యార్థికి డిగ్రీ అవ్వగానే ఉద్యోగంతో, ప్రత్యేక కోచింగ్ ఉంటుందన్నారు. వచ్చే తరగతిలో 570 మార్కులు దాటితే ఇంటర్లో మొదటి సంవత్సరం ఫీజు రాయితీ పూర్తిగా ఉంటుందని, 550 మార్కులు దాటితే 50 శాతం రాయితీ, 500 దాటిన వారికి 25 శాతం రాయితీ కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంఆర్కే, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్, ఏజీఎం గణేష్, డీన్ సుధాకర్, కళాశాల నూతన అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాప్‌ల ద్వారా అన్ని సేవలు పొందవచ్చు

స్టేట్ బ్యాంకును ప్రారంభిస్తున్న దృశ్యం

అత్తిలి: అత్తిలిలో ఆధునికీకరించిన స్టేట్ బ్యాంకు కార్యాలయాన్ని బ్యాంకు తాడేపల్లిగూడెం రీజనల్ మేనేజర్ రమేష్ నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ యుగంలో ఖాతాదారులు బ్యాంకుకు రావలసిన అవసరం లేకుండానే వివిధ రకాల సేవలను ఇంటి వద్ద నుండే పొందవచ్చునని తెలియజేశారు. సంబంధించిన యాప్‌ల ద్వారా అన్ని రకాల సేవలను పొందవచ్చునని తెలిపారు. ఖాతాదారుల మన్నలను పొందిన శాఖగా అత్తిలి శాఖ గుర్తింపు పొందడం ఆనందంగా ఉందన్నారు. బ్రాంచ్ మేనేజర్ ఎస్.ఎస్.కే శ్రీధర్, సిబ్బంది పీఏఎస్ అయ్యప్పరాజు, పి వెంకట్రావు, కే రంజిత్ కుమార్, ప్రేమ్ భరత్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు గ్యాస్ 'మంట'

- వాణిజ్య గ్యాస్ సిలిండర్ రూ.3,300లు
- ప్రత్యామ్నాయం వైపు వ్యాపారులు
- కట్టెల పొయ్యిలు.. ఎండిన కొబ్బరి చెక్కలపై వంటలు

తాడేపల్లిగూడెం పట్టణంలో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న దృశ్యం

బ్లోయర్ ఆధారిత పొయ్యి

వంట చేస్తున్న ప్రసాదిరెడ్డి

తాడేపల్లిగూడెం రూరల్: గ్యాస్ కష్టాలు గృహ, వాణిజ్య వినియోగదారులను నేటికీ వెంటాడుతున్నాయి. ఒకప్పుడే గ్యాస్ కష్టాలను ఇబేవల పెట్రోలు, డీజిల్ కష్టాలు వెనక్కి నెట్టాయి. అయితే గ్యాస్ కొరత మాత్రం యథావిధిగా కొనసాగుతుండంతో క్షేత్రస్థాయి ప్రజలు నుంచి వింటున్న మాట. గృహవినియోగదారులకు గ్యాస్ బుక్ చేసిన 10 నుంచి 15 రోజులు సమయం పడుతుండని వినియోగదారులు వాపోతున్నారు. రెండు, మూడు నెలలకొకసారి బుక్ చేసిన వారికి సైతం సిలిండర్‌లు సకాలంలో అందడం లేదని చెబుతున్నారు. ఇదిలా ఉంటే వాణిజ్య అవసరాల గ్యాస్ సిలిండర్ బుక్ చేసినా వచ్చే పరిస్థితి లేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. బ్లాక్ మార్కెట్‌లో రూ.3,300లకు విక్రయిస్తున్నట్లు పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేసేది లేక ప్రత్యామ్నాయ వంట చెరకు అయిన వుల్లు, కొబ్బరి మట్టలు, కొబ్బరి చెక్కలు, ఊకను వినియోగిస్తున్నట్లు చెబుతున్నారు.

గ్యాస్ పొయ్యిలకు బ్లోయర్లు

వాణిజ్య వినియోగదారులు గ్యాసును కొనగోలు చేయలేక చిన్నపాటి పొయ్యిలను కొనుగోలు చేసి వాటికి ఎలక్ట్రికల్ బ్లోయర్లను వినియోగిస్తూ వ్యాపారులు వంటలు చేయడం గమనార్హం. ఇనుప పొయ్యిల్లో కొబ్బరి చెక్కలను వేస్తూ మంట అధికంగా రావడానికి ఎలక్ట్రికల్ బ్లోయర్లను అనుసంధానిస్తున్నారు. ఒకప్పుడు సామాజిక మాధ్యమాల్లో చూసి నివ్వెరబోయిన ప్రజలు ప్రత్యక్షంగా వాటి వినియోగాన్ని చూస్తూ ముక్కున వేలేసుకుంటున్నారు. దీన్ని బట్టి గ్యాస్ కష్టాలు ఏ మాదిరిగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.



గ్యాస్ కొనలేకపోతున్నాం

గతంలో రూ.1800లు ఉండే వాణిజ్య గ్యాస్ ప్రస్తుతం రూ.3300లకు చేరింది. గ్యాస్ నిల్వలు లేక, గ్యాస్ కొరత కారణంగా ఈ సమస్య తలెత్తింది. దీంతో వ్యాపారాన్ని ఆపేయలేక, కుటుంబ పోషణ నిమిత్తం ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో పాటు పొయ్యిలు మాదిరిగా ఉండే పొయ్యిలను కొనగోలు చేసి, మంట ఎక్కువగా రావడానికి బ్లోయర్లను వినియోగిస్తున్నాం. దాన్ని పైపే స్ట్రీడ్ లైన్, వంటకాలు తయారు చేస్తున్నాం. గ్యాస్‌ను వ్యాపారులకే అందుబాటులోకి తీసుకురావాలి.

– ఎల్.ప్రసాదిరెడ్డి, బిరు వ్యాపారి, తాడేపల్లిగూడెం

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో టీవీరామకృష్ణ

పెంటపాడు: కార్పొరేట్‌కు ధీటుగా ఒత్తిడి లేని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆకర్షితులు కావాలని పెంటపాడు ఎంఈవో టీవీ రామకృష్ణ పేర్కొన్నారు. గ్రామంలో మంగళవారం బడిపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో రామకృష్ణ మాట్లాడారు. బడిఈడు పిల్లలు తప్పక ప్రభుత్వ బడిలో చేరాలన్నారు. ప్రభుత్వం ద్వారా నడుస్తున్న పాఠశాలలో ఉత్తమ బోధన ఉంటుందన్నారు. బేసిక్‌స్కూలు హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు తప్పక పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు, సీఆర్‌సీలీలు చిట్టెమ్మ, సాయిరాంలు ఎంఈవో టీవీ రామకృష్ణ, తదితరులు పాల్గొని బడి ఈడు గల చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమద్ జయంతి



మున్సిపల్ కార్యాలయ వద్ద ఆంజనేయస్వామి

మాదవరంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పెంటపాడులో హనుమద్ వ్రతాలు చేస్తున్న భక్తులు

తాడేపల్లిగూడెం (టీఓఎన్): పట్టణంలోని అన్ని హనుమద్ ఆలయాల్లో హనుమద్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఆంజనేయస్వామి, సుబ్బారావుపేటలోని చిన్న ఆంజనేయస్వామి, హౌసింగ్‌బోర్డు సువర్ణల సమేత ఆంజనేయస్వామి, ఇతర ఆలయాల్లోనూ హనుమాన్‌కు ప్రత్యేక పూజలు జరిగాయి. నారీకేళాలతో, సామూహిక వివిధ పుష్పములతో సహస్ర నామావళి పూజలు జరిగాయి. తొలుత హౌసింగ్ బోర్డు వద్ద హనుమాన్ యాత్ర వారిచే శోభాయాత్ర జరిగింది. రాత్రి సువర్ణల సమేత ఆంజనేయస్వామికి కల్యాణం నిర్వహించారు.

హనుమంతునికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం రూరల్: హనుమద్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రతీకరమైన గోధుమ కానడం, హనుమద్ జయంతి వెరసి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మాదవరం కోతిగంపల ఆంజనేయస్వామి వారి ఆలయంలో సువర్ణల సహిత ఆంజనేయస్వామివారి కల్యాణం నిర్వహించారు. అలాగే, నీలాద్రిపురం, దండగర్ల, జగన్నాథపురం, అప్పారావుపేట, మోదుగగూరం, పట్టింపాలెం, బంగారుగూడెం, వీరంపాలెం, కృష్ణాయపాలెం, నవాబుపాలెం, నందమూరు, కుంచనపల్లి తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి వార్ల ఆలయాల్లో నాగవల్లి దళార్చన, గంగ సింధూరార్చన, అప్పాలతో అర్చనలు జరిపారు. ఆరుగొలనులో నూకల ధన లక్ష్మి దంపతులు పీఠలపై కూర్చొని పూజలు జరిపారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్ జయంతి

పెంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం హనుమద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలంపురం అభయాంజనేయస్వామి ఆలయం, బైరాగిమఠం ఆంజనేయస్వామి ఆలయంతో పాటు, గ్రామంలో వెలంపేట రామాలయం, ముదురూరు, ప్రత్తిపాడు, యానాలపల్లి, పరిమెళ్ల, మీనవల్లిపూరు, తదితర గ్రామాల్లో ఆంజేయస్వామి ఆలయాల్లో హనుమద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వలు ఆలయాల్లో అన్నదానాలు రాదనలు చేశారు. వెలంపేట గొరిదేవి అమ్మవారి ఆలయం వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన రెడ్డి నాగేశ్వరరావు, భాను దంపతులు హనుమద్ వ్రతాలు, హోమాలు చేశారు. పెంటపాడు వెలమ సంక్షేమసంఘం, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫైపిస్కా సీఈవో సీనీ సంఘ జిల్లా నాయకులు రెడ్డి సూరిబాబు, పెంటపాడు వెలమ సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రైవేపర్తు సెంటర్‌లో మానవ హారం చేస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సత్తి మణికంఠరెడ్డి అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మంగళవారం తణుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పైడిపర్రు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం, ప్రజా చైతన్యం పెంపొందించే దిశగా డైరెక్టర్ ఆఫ్ ఎనఫోర్స్‌మెంట్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ బి.శ్రీలత ఆదేశాల మేరకు ఈగల్ టీం, తణుకు రూరల్ పోలీసులతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజలోన్నతి ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉన్నమని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉన్నప్పుడే సమాజం నుంచి డ్రగ్స్ సమమ్మారిని తరిమి కొట్టగలమని అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టోల్ ఫ్రీ 1972 నంబరుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు ఆర్.మధుబాబు, బి.లక్ష్మి, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

భావ వ్యక్తీకరణ బాలికల హక్కు

తాడేపల్లిగూడెం రూరల్: భావ వ్యక్తీకరణ, అవసరాలు గుర్తించడం, వృద్ధ వర్గాల బాలికల హక్కు అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.ఎస్తేరు రాణి అన్నారు. కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కుంచనపల్లి గ్రామ సచివాలయం వద్ద నా అవసరాలు – మన సవాళ్లు అనే అంశంపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఆరోగ్యం, భద్రత, విద్య బాలికల భవిష్యత్తు కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఆరుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో సఖీ, యువ గ్రూపులకు నా అవసరాలు – మన సవాళ్లు అనే అంశంపై అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్ గురించి బాలికలకు వివరించారు. డీసీపీయూ సోషల్ వర్కర్ పి.జేమ్స్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మి, బి.రాణి, ఎస్కే. కాజా బీ తదితరులు పాల్గొన్నారు.



కుంచనపల్లిలో కిశోర వికాసం కార్యక్రమం దృశ్యం

పెంటపాడులో బాలికలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాలికలు చట్టాలపై అవగాహన అవసరం

పెంటపాడు: పోక్సో చట్టం, బాలలహక్కులపై కిశోర్ బాలికలు అవగాహన పొందటం మండల ఐసీడీఎస్ సూపర్‌విజర్‌లు దుర్గాభవాని, సుజాతలు పేర్కొన్నారు. మంగళవారం పెంటపాడు, ప్రత్తిపాడు ప్రాంతాలో 4వ సెక్టర్ కిశోర్ వికాశం పేరిట వేసవి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా 15-18 సంవత్సరాల బాలికలకు ఆమె పోక్సో చట్టం , బాలికల హక్కులు, ఆరోగ్యపరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎఎన్ఎం పూర్ణ, ఎంఎస్‌కే శ్రీవిద్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది, కిశోర్‌బాలికలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తణుకు అర్బన్: ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో కార్మికులపై పెట్టిన అక్రమ కేసులు తొలగించి కార్మికులను బేషరతుగా విడుదల చేయాలని అక్కమార్ బ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కోనాల బీమారావు డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ వద్ద నోయిడా కార్మికుల అరెస్టులను నిరసిస్తూ వారి న్యాయ పోరాటానికి సంఘీభావం తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీమారావు మాట్లాడుతూ కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 12 గంటల పని రద్దు చేసి 8 గంటల పని అమలు చేయాలని కోరుతూ గతనెల ఏప్రిల్‌లో నోయిడాలో శాంతియుతంగా ఉద్యమిస్తున్న కార్మికులపై పోలీసులు లాఠీచార్జ్ జరిపి శాంతియుత ఉద్యమాన్ని హింసాత్మాకంగా మార్చి వందలాది మంది కార్మికులు అరెస్టు చేసి ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా అక్రమంగా నిర్బంధించారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని, కారి మిక లేబర్ కోర్స్ రద్దు చేయాలని బీమారావు డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు చిక్కాల దుర్గాప్రసాద్, దేవ పెద్దిరాజు, అడుసుమిల్లి రమేష్, పుచ్చకాయల శ్యామ్‌రావు, పి. దుర్గారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో నిరసన తెలుపుతున్న భీమారావు, కార్మికులు

భీమవరం వన్‌టౌన్ సీఐగా రమేష్

భీమవరం: భీమవరం వన్‌టౌన్ సీఐగా ఎ రమేష్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎం నాగరాజు బదిలీ కావడంతో ఆయన స్థానంలో రమేష్‌ను సీఐగా నియమించారు. పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: డి.నెం.20-23-8, రాజమండ్రి-533104. ఫోన్: 0883-2475691

అనుబంధం – 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

నిక్కాప్రైజెస్ & లీకస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002. క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు **SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం తన క్రింది జప్తు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద కేర్కొన్న సందర్భాలలో చార్జ్ తీసుకోబడిన ఆస్తుల యొక్క ఇ-వేలం (**SARFAESI** చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉంటే అలాగే ఉన్నది" మరియు "నిలి ఉన్నదే అనే విధంగా" పద్ధతిలో తేదీ.29-05-2026 విక్రయించబడుతుందని మరియు అక్షర పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజాసమీపమున తెలియజేయబడింది.

ఖుజుర్(రోజ) మరియు హోబులా(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఇబాయిమములు, సెక్యూరిటీ విధానం, రిజర్వు ధర మరియు ధరావతి మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1	**ఖుజుర్(రోజ) పేరు మరియు చిరునామా:** బెజవాడ సురేష్ (లోన్-1139), తండ్రి: బి.రంగారావు, డి.నెం. 6-2-6/2, మసీదు సెంటర్, తాడేపల్లిగూడెం, వ.గో.జిల్లా., ఆం.ప్ర. **బకాయి మొత్తం : తేది. 31.10.2023** నాటికి చెల్లించవలసిన బకాయి **MORT లోన్ ఖాతా నెం. 423తో** పాటు **రూ.11,89,083/-** (అక్షరాల పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనుబై మూడు రూపాయలు మాత్రమే) మరియు **తేది.01-11-2023** నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా. **బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్:** ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచ్ **స్థిరాస్తుల వివరములు:** తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, మున్సిపల్ ఆసెస్‌మెంట్ నెం.8128, ప్రస్తుత వార్డు నెం.10, పాత వార్డు నెం.18 లోని దోర్ నెం. 6-2-6/1తో 145 చ.గ.లు లేదా 117.04 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలములోని రెండు పోర్షన్‌ల పెంకుటిల్లు గృహ సెటిల్‌మెంట్ డీడ్ దాఖ్వమెంట్ నెం.3638/2009, తేది. 03-08-2009 ప్రకారం తెలవాడ సురేష్, తండ్రి: రంగారావు గారి కీ చెందిన తనఖా ఆస్తినకు **హద్దులు: తూర్పు :** దూసనూడి సత్యనారాయణ గారి స్థలము, **దక్షిణం :** కోట నాగ గారి స్థలము, **పడమర :** సేక్ సుభాన్ గారి దమ్మిడి గోడలోని మధ్య లైన్ మరియు సెప్రూలు అస్తి. **ఉత్తరం :** రెండు గజములు వెడల్పు తమ్మిడి నడకదారి. రు ఏ పిర్దులలో 145 చ.గ.లు లేదా 117.04 చ.మీ.ల విస్తీర్ణం గల స్థలము మరియు పెంకుటిల్లు పోర్షన్ అన్ని రకాలుగా సరే. **సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమీ లేవు--** **రిజర్వు ధర : రూ.18,00,000/- ఇ.ఎం.డీ. (బయానా) : రూ.1,80,000/- జిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-**
2	**ఖుజుర్(రోజ) పేరు మరియు చిరునామా:** 1) శ్రీమతి దేవరాజు వీర సత్యవతి, (తేది. 13-05-2021 కటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్రమూర్తి గారి చట్టబద్ధమైన వారసులు), తండ్రి: ఎమ్.యస్.ఆర్.సి.హెచ్.మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌ఎల్‌బి కాలనీ, దివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు. 2) శ్రీమతి అన్నపూర్ణమల్లిక తమిళి, (తేది.13-05-2021 నాటి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్ర మూర్తి యొక్క చట్టబద్ధమైన వారసులు), తండ్రి : ఎమ్.యస్.ఆర్.సి.హెచ్.మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌ఎల్‌బి కాలనీ, దివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు. 3) శ్రీమతి మాగాపు ఇందిరా ప్రియదర్శిని, (మాగాపు ఎస్ ఎస్ ఎ ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, తేది.01-04-2025 యొక్క లీగల్ వారసులు సర్టిఫికేట్ ప్రకారం), భర్త: శ్రీ మాగాపు ఎస్ ఎస్ ఎ ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌ఎల్‌బి కాలనీ, దివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు. 4) మగాపు హిరణ్యబాయి, తండ్రి: శ్రీ మాగాపు ఎస్ ఎస్ ఎ ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ (మాగాపు ఎస్ ఎస్ ఎ ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, తేది.01-04-2025 యొక్క లీగల్ వారసులు సర్టిఫికేట్ ప్రకారం), డి.నెం.:12-33-4, యస్‌ఎల్‌బి కాలనీ, దివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు. 5) మగాపు ప్రవీణ, (మాగాపు యమీనీసాయిస్ పూర్ణ ప్రభాకర గాంధీ, తేది.01-04-2025 యొక్క లీగల్ వారసులు సర్టిఫికేట్ ప్రకారం), తండ్రి: శ్రీ మాగాపు ఎస్ ఎస్ ఎ ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌ఎల్‌బి కాలనీ, దివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు. (శ్రీ మాగాపు ఎస్.ఎస్.వి.ఎస్. పూర్ణ ప్రభాకర గాంధీ (తేది.13-05-2021 నాటి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు (శ్రీరామ చంద్ర మూర్తి యొక్క ఇతర చట్టబద్ధ వారసులకు కూడా వర్తిస్తాయి.) బకాయి మొత్తం : **MORT LOAN** ఖాతా నెం.170 కు వెండి రూ.2,71,993/- (అక్షరాల రెండు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే), **MORT LOAN** ఖాతా నెం.97 కు వెండి రూ.6,85,375/- (అక్షరాల ఆరు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మొత్తం కలిపి తేది.30-11-2024 నాటికి రూ.9,57,368/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఏడు వేల మూడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.12.2024 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా **బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ :** ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్ **స్థిరాస్తుల వివరములు:** రిజిస్ట్రరు అమ్మకం దస్తావేజు దాఖ్వమెంట్ నెం.1376/1987, తేది.03-04-2018 ప్రకారం శ్రీ మాగాపు శ్రీరామచంద్రమూర్తి, తండ్రి : సత్యనారాయణ గారికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు నగర-రిజిస్ట్రార్ పరిధిలో, తణుకు మున్సిపల్ కార్పొరేషన్, తణుకు గ్రామం తాటాకా, వార్డు నెం.7, జరాయితీ మెట్ట జి.యస్.నెం.6/ఏ1 లోని ఎ.0.50 సెంట్లు భూమి లోని తూర్పు వైపు మార్గంచేత లే అప్పట్ ప్లాను లోని పూర్తి విస్తీర్ణం ఎ. 1.09 సెంట్లు లే అప్పట్ ప్లాను నెం. 602/1985,